స్నేహితుని కుటుంబానికి రూ.60 వేలు సహాయం

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట పట్టణంలో శ్రీను అనే వ్యక్తి పేదరికంతో పాటు మరోవైపు అనారోగ్య సమస్యతో బాధ పడుతున్న పరిస్థితుల్లో కుమార్తె పెళ్లి కోసం అప్పటి పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు బుధవారం రూ.60 వేలు నగదు సహాయాన్ని అందజేశారు. 1994 సోంపేటలో పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పలువురు స్నేహితులు శ్రీను కుటుంబానికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో బీన ఈశ్వరరావు, చిత్రాడ శ్రీనివాస్, తామాడ జానకిరామ్, కందాళం రవి, పదుము సారథి, దశముఖ వైకుంతరావు, కృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనకు అన్ని విధాల సహకరిస్తాం : జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ముందుకు వస్తే అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ హామీ ఇచ్చారు. జిల్లా ఏర్పడి75 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా స్థానిక నాగావళి హెూటల్లో బుధవారం నిర్వహించిన పారిశ్రామిక వేత్తల సదస్సులో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో భూ సమస్య లేదని, పరిశ్రమల స్థాపనకు అవసరమైన దరఖాస్తులు సమర్పిస్తే ఏపీఐఐసీ ద్వారా భూముల కేటాయింపు చేస్తామని తెలిపారు. అదేవిధంగా విశాఖపట్నం నుంచి బోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, భోగాపురం నుంచి మూలపాడు పోర్ట్ వరకు ఆరు లైన్ల రహదారి నిర్మాణం జరగనున్నందున, సుమారు 193 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉన్నందున, ఆయా కారిడార్ల వెంబడి పరిశ్రమల నెలకొల్పితే పారిశ్రామికవేత్తలకు ఆదాయంతో పాటు జిల్లా అభివృద్ధికి, నిరుద్యోగ సమస్య నిర్మూలనకు అవకాశం ఉంటుందని వివరించారు. అదే విధంగా పరిశ్రమల స్థాపనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాల ప్రవేశపెట్టాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని పారిశ్రామిక దారులకు కలెక్టర్ సూచించారు. ఇప్పటికే జిల్లాలో తయారవుతున్న రెడీమేడ్ ఉత్పత్తులకు వాల్యూ ఆడ్ చేయడం ద్వారా మరింత మెరుగైన వర్షన్ ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు. అదేవిధంగా పలాసలో జీడిపప్పు ఉత్పత్తులు, తీరప్రాంతమందు ఆక్వా కల్చర్ ఉత్పత్తులు, జిల్లాలో అధికంగా లభిమయ్యే మామిడి, పనస, జీడి మామిడి తదితర ఉత్పత్తులకు విలువలను జోడిస్తే నాణ్యమైన ఉత్పత్తులు తయారు చేయ వచ్చన్నారు. భూమి కేటాయింపును పూర్తి అభివృద్ధి, పాక్షిక అభివృద్ధి, ఫ్లయిన్ ల్యాండ్ విధానాలలో పారిశ్రామికి వృక్తులకు అవసరమైన విధంగా అందజేస్తామన్నారు. ప్రభుత్వ ఖాళీ భవనాలను కూడా తాత్కాలికంగా అందిస్తామని తెలిపారు. ప్రైవేట్ భూములను సైతం పారిశ్రామిక వేత్తలు కొనుగోలుకు సహకరిస్తామని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ, 2047 స్వర్ణాంధ్ర సాధన స్థాపనకు లక్ష్యంగా పెట్టుకున్నామని ఆ సమయానికి శ్రీకాకుళం జిల్లా మొదటి ఐదు స్థానాలలో ఒకటిగా ఉండాలన్న ఆకాంక్షకు పరిశ్రమల ఏర్పాటు అవసరమన్నారు. సెప్టెంబర్ నాటికి మూలపేట పోర్ట్ పూర్తయ్యే అవకాశం ఉందని, కార్గో టెర్మినల్ ఏర్పాటుకు అధ్యయనం జరుగుతోందని వాటి వల్ల పారిశ్రామిక అభివృద్ధికి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. కళింగపట్నం పోర్ట్ లో పాసింజర్ జెట్టి, మరో రెండు మినీ జెట్టీలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ ప్రాంతంలో కార్మిక సమస్య లేదని, అంతరాష్ట్ర రహదారి సదుపాయం ఉందని పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తే సహకారం అందిస్తామని వివరించారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ట్రైనీ కలెక్టర్ పృథ్వీరాజ్, డిఆర్ఓ ఎం.వెంకటేశ్వరరావు, డిఐసి జనరల్ మేనేజర్ జి యం శ్రీధర్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మురళీమోహన్, టూరిజం అధికారి నారాయణ రావు, సుమారు 50 మంది పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

సైనికుని కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - పలాస : సైనికునిగా తమతో పాటు పని చేస్తూ ఈ నెల 2న మృతి చెందిన ఈశ్వరరావు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు తోటి సైనికులు. పలాస మండలం పద్మనాపురం గ్రామానికి చెందిన బి.ఈశ్వరరావు ఐటీబీపీ 21వ బెటాలియన్ జమ్మూ కశ్మీర్ లో విధులు నిర్వర్తిస్తున్నారు. సెలవుపై వచ్చిన ఈశ్వర్రావు కడుపునొప్పిని తట్టుకోలేక స్వగ్రామంలో ఈ నెల రెండో తేదీన మృతి చెందిన ఈశ్వరరావుకు భార్య ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న ఐటీబిపి తెలుగు జవాన్లు 91 వేలు రూపాయలు ఐటిబిపి జవాన్లు పి. విజయ్, కె.మురళి మోహన్, షణ్ముఖారావు చేతుల మీదుగా ఆర్థిక సాయం అందించారు. జవాన్ కుటుంబానికి అండగా నిలిచిన తోటి ఐటిబిపి తెలుగు జవాన్లను పలువురు ప్రశంసిస్తున్నారు.

కొర్లాం చోరీ కేసులో దొంగలు అరెస్ట్..చోరీ సొత్తు స్వాధీనం

విశాలాంధ్ర - సోంపేట : ఈ మండలం బారువ పోలీస్‌స్టేషన్‌పరిధిలో గల కొర్లాం గ్రామంలో జూలై 28న రెండు పక్క పక్క ఇళ్లల్లో చోటు చేసుకున్న చోరీ సంఘటనల్లో బంగారంతో పాటు నగదు దొంగిలించుకుపోయిన విషయం తెల్సిందే. ఆయా కేసుల్లో వెస్ట్‌బెంగాల్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు మహిళా దొంగలను బారువ ఎస్సై హరిబాబునాయుడు, సోంపేట సీఐ మంగరాజు సిబ్బందితో కలిసి తమదైన రీతిలో పట్టుకున్నారు. వీరిని అరెస్ట్ చేసి బుధవారం కోర్టుకు తరలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకర్ల సమావేశంలో సీఐ మంగరాజు కొర్లాం దొంగతనం వివరాలను వెల్లడించారు. కొర్లాం గ్రామానికి చెందిన తూగా బాలమ్మ ఇంటిలో ఎవరూ లేని సమయంలో దొంగలు ప్రవేశించి అర తులం గోల్డ్ చైన్‌తో పాటు 7 వేల రూపాయల నగదును దోచుకున్నారు. అలాగే గార వాణి ఇంటిలో ప్రవేశించి అరతులం గోల్డ్ చైన్, 2 జతల బంగారు చెవి దుద్దులు, ఒక జత సిల్వర్ పట్టీలు దొంగిలించుకుపోయారు. ఫిర్యాదు అందిన వెంటనే ఆ ఇళ్లను పరిశీలించి కేసు నమోదు చేసి సమీపంలో గల సీసీ టీవీ ఫుటేజ్‌ల ఆధారంగా కేసులు నమోదు చేశారు. ఈ దర్యాప్తులో వెస్ట్ బెంగాల్ మదీనాపూర్‌కు చెందిన మోనిక సింగ్ అనే మహిళ, అలాగే అదే రాష్ట్రం మదీనాపూర్‌కు చెందిన సొయిదా సింగ్ అనే మరో మహిళను అరెస్ట్ చేశారు. వీరిద్దరూ ప్రస్తుతం ఒరిస్సా బరంపురంలో బైపాస్ రోడ్డులో గల సెంటిపాడియా వద్ద నివాసం ఉంటున్నారు. దొంగలను పట్టుకున్న సీఐ, ఎస్సైలను శ్రీకాకుళం ఎస్పీ అభినందించారు.

ఎల్ఆర్ఎస్‌తో మీ సొంత ఇంటి కల సొంతం చేసుకోండి

మున్సిపల్ కమిషనర్ నడిపెన రామారావు

విశాలాంధ్ర - పలాస : ఎల్ఆర్ఎస్‌తో మీ సొంత ఇంటి కల సొంతం చేసుకోండని మున్సిపల్ కమీషనర్ నడిపేన రామారావు అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థలం కొన్నట్లు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ఉంటే ఎల్ఆర్ఎస్‌లో ప్లాట్ ను క్రమబద్ధీకరించు కోవచ్చునని అన్నారు. అనుమతులు లేని లే-అవుట్ లలో జూన్ 30, 2025 తేదీ లోపుగా ప్లాట్ కొని రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు ఎవరైనా ఎల్ ఆర్ ఎస్ పథకంలో దరఖాస్తు చేసుకొనుటకు అర్హులని కమిషనర్ తెలిపారు. ఈ పథకం యొక్క ఫీజులో చాలా రాయితీలను కూడా ప్రభుత్వం వారు ప్రకటించారన్నారు. దరఖాస్తు చేసుకునేటప్పుడు 10 వేల రూపాయలు తగ్గకుండా ప్రాథమికంగా చెల్లించాలనీ. ఫీజు మొత్తం 45 రోజుల్లో చెల్లిస్తే 10 శాతం రాయితీ, 45 నుండి 90 రోజులలో చెల్లిస్తే 5 శాతం రాయితీ, మరియు రెగ్యులరైజేషన్ ఫీజు కాకుండా 14% ఓపెన్ స్పేస్ చార్జీలలో 7 శాతం రాయితీ కూడా ఉంటుందన్నారు. ఈ అవకాశం అక్టోబర్ 2025 నెల ఆఖరి వరకు ఉంటుందని కమిషనర్ రామారావు తెలిపారు. ఈ పథకంపై ప్రజలకు పూర్తి అవగాహన కలిగించుట కొరకు పురపాలక సంఘంలో గల 22 మంది అనాథరైజుడ్ లే-అవుట్ యజమానులతో త్వరలో సమావేశం నిర్వహించి ఆథరైజ్ చేసుకునేటందుకు గాను వారికి పూర్తి అవగాహన కల్పించుట జరుగుతుందని తెలిపారు. ఈ పురపాలక సంఘంలో ప్రజలు స్థలం కొనేటప్పుడు ఈ పురపాలక సంఘం టౌన్ ప్లానింగ్ విభాగమునందు సంప్రదించాలని సూచించారు.

కిడ్నీ వ్యాధి బారిన పడి పీజీ చదివిన విద్యార్థి మృతి

విశాలాంధ్ర - మందస : మండలం బాహాడపల్లి గ్రామానికి చెందిన 25 సంవత్సరాలు వయస్సు గల యువకుడు మామిడి ఈశ్వరరావు కిడ్నీ వ్యాధి బారినపడి మరణించారు. గత ఐదు సంవత్సరాలుగా కిడ్నీ వ్యాధితో ఈ యువకుడు బాధ పడుతూ వ్యాధి తీవ్రత ఎక్కువ కావడంతో మరణించారు. ప్రభుత్వ పరంగా వైద్య సహాయం సక్రమంగా లేకపోవడంతో కొడుకును వివిధ ప్రాంతాల్లోని ప్రైవేటు ఆసుపత్రి వైద్యులతో తల్లి దండ్రులు మామిడి తులసయ్య రాధమ్మలు చికిత్స చేయించారు. లక్షలాది రూపాయలు అప్పులు చేసి ఈ వ్యాధి నయం కోసం ఖర్చు చేసిన కొడుకు బతకలేదని ఆవేదన వ్యక్తం చేశారు. యువకుడైన మామిడి ఈశ్వరరావు పీజీ చదివారు. ఈశ్వరరావు మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి ఆయన స్నేహితులు బంధువులు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరై రోదిస్తున్నారు.

ప్రకృతి వ్యవసాయంలో 'శ్రీ వరి సాగు' ఎంతో లాభదాయకం

ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రొజెక్ట్ మేనేజర్ సత్యన్నారాయణ

విశాలాంధ్ర - నరసన్నపేట : ప్రకృతి వ్యవసాయంలో శ్రీ వరి సాగుచేసినట్లయితే రైతాంగానికి ఎంతో లాభదాయకంగా ఉంటుందని ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రొజెక్ట్ మేనేజర్, పూజారి సత్యన్నారాయణ అన్నారు. బుధవారం మండలంలోని రావులవలస గ్రామంలోని పల్లి శివ, పల్లి శంకరరావు అనే రైతులతో సుమారు 7ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం ద్వారా శ్రీ వరి సాగులో భాగంగా వరి నాట్లు వేసే యంత్రంతో పొలంలో నాట్లు వేయించారు. ఈ సందర్భంగా మేనేజర్, సత్యన్నారాయణ మాట్లాడుతూ రైతులు శ్రీ వరి సాగుచేయటం వలన విత్తనం ఖర్చు, కూలీల ఖర్చు తగ్గుతుందని, 15రోజుల లేత నారు మొక్క మొక్కకు దూరం 25సెం.మీటర్లు, పాటించటం వలన మొక్కలకు గాలి, వెలుతురు బాగా తగిలి, పిలకలు ఎక్కువగా వేయటం వలన సాధారణ పద్ధతి కంటే సుమారు 15బస్తాల ధాన్యం అధికంగా దిగుబడి వస్తుందన్నారు. దీని వలన రైతులకు ఎక్కువ ఆదాయం వస్తుందని, సత్యన్నారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం జిల్లా అదనపు డిపిఎం, ధనుంజయ్, మాస్టర్ ట్రైనీ, తోట రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

ఎస్ఐ కె.కృష్ణప్రసాద్

విశాలాంధ్ర - మందస : విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మందస ఎస్.ఐ కె.కృష్ణ ప్రసాద్ అన్నారు. సంకల్పం కార్యక్రమంలో భాగంగా, బుధవారం, మందస ప్రభుత్వ జూనియర్ కళా శాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు బాల్య వివాహం, వరకట్న వేధింపులు, గృహహింస, ఈవ్-టీజింగ్, ఆన్‌లైన్ మోసం మరియు సైబర్ నేరాలు వంటి విస్తృత శ్రేణి అంశాలపై అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితిలో 112, మహిళల హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 తదితర అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్‌లను నోట్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

చికాకోల్‌కు 75 వసంతాలు : ఎస్‌విజె ప్రిన్సిపల్ భాస్కరరావు

విశాలాంధ్ర - కవిటి : నాటి చికాకోల్ నేడు శ్రీకాకుళంగా పిలవబడుతుందని శ్రీకాకుళం జిల్లా ఏర్పడి 75 వసంతాలు పూర్తిచేసిన సందర్భంగా శ్రీకాకుళం చరిత్ర భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎస్విజె డిగ్రీ ప్రిన్సిపల్ భాస్కరరావు అన్నారు. ఈ మేరకు బుధవారం ఎస్విజె విద్యాసంస్థల ఆవరణంలో డిగ్రీ యూనిట్ 1,2 జూనియర్ కళాశాల యూనిట్ విద్యార్థులు శ్రీకాకుళం జిల్లా ఆవిర్భవించి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాకు పూర్వం చికాకోల్ అని పిలిచేవారని ఈ పట్టణం నాగావళి, వంశీధార నదుల మధ్యలో ఉందని శ్రీకాకుళం యొక్క తొలి చరిత్ర తూర్పు గంగా రాజవంశం కాలం నాటిదనీ ఆంధ్రప్రదేశ్ కు చివరన ఒడిశా రాష్ట్రము దగ్గర ఉందని తెలిపారు. ఎంతో ఘన చరిత్ర కలిగి ఉన్న ఈ జిల్లాలో ప్రాఖ్యత కలిగిన నాయకులకు జన్మ స్థానం అని అన్నారు. ఈ జిల్లాలో సర్దార్ గౌతు లచ్చన్న, కోడి రామమూర్తి, గరిమేళ్ల సత్య నారాయణ, సినీ నటుడు శరత్ బాబు, కరణం మల్లేశ్వరి వంటి వారు జిల్లా ఖ్యాతి దేశ నలుమూలలకు విస్తరించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జే.సంగీత, ఎన్ఎస్ఎస్ పీఓలు ఆర్.మహేష్, జి.జగన్నాయుకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

నవోదయ ఐశ్వర్యకు అభినందించిన ఎమ్మెల్యే ఎన్ఈఆర్

విశాలాంధ్ర - రణస్థలం : మండల కేంద్రం లో గల ఐరిస్ సాకల్య పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి చదువుతున్న లోచర్లపాలెం గ్రామం కు చెందిన సింక ఐశ్వర్య నవోదయలో సీటు సాధించారు. విద్యార్థిని ఐశ్వర్యకు ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదుటి ఈశ్వరరావు బుధవారం అభినందించారు. పాఠశాల ఆహ్వానం మేరకు మండల విద్యాశాఖ అధికారి త్రినాథ రావు పాఠశాలను సందర్శించి ఐశ్వర్యను అభినందించారు. పాఠశాల డైరెక్టర్ కోమనావల్లి హరిక్రిష్ణ మాట్లాడుతూ మన శ్రీకాకుళం జిల్లా నవోదయలో 9వ తరగతిలో భర్తీకావాల్సిన ఒక్క సీటు కోసం 800 పై చిలుకు విద్యార్థిని విద్యార్థులు ఈ పరీక్షలో పాలుపంచుకోగా, జిల్లాలో ఆ ఒక్క సీటును మన ఐరిస్ సాకల్య స్కూల్ లో చదువుతున్న విద్యార్థి ఐశ్వర్య కైవసం చేసుకోవడం చాలా సంతోషంగా ఉంది అని, ఇంతటి ఘనత సాధించి ఐరిస్ సాకల్య పాఠశాలకు మంచి పేరును తెచ్చిపెట్టిన ఐశ్వర్య కు మరియు తల్లితండ్రులుకు అభినందనలు తెలుపుతూ మిగతా విద్యార్థులు కూడా స్ఫూర్తి గా తీసుకొని పోటీ రంగంలో మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోస్ట ఎంపీటీసీ అసిరినాయుడు గణిత అధ్యాపకులు రమణ హిందీ బోధకులు పాపారావు విద్యార్థి తల్లితండ్రులు పాల్గొన్నారు.

ఉత్సాహంతో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

విశాలాంధ్ర - రణస్థలం : మండల కేంద్రం రామతీర్థం కూడలి నుండి శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధి కారులు, నాయకులు, కార్యకర్తలు, పోలీస్ సిబ్బందితో కలిసి బుధవారం ఉత్సాహపూరిత వాతావరణంలో" భారత్ మాతాకి జై" నినాదాలు చేస్తూ, త్రివర్ణ పతాకాలను ఎగురవేస్తూ ర్యాలీ నిర్వహించారు.

మాదకద్రవ్య రహిత దేశంగా తీర్చిదిద్దుదాం

విశాలాంధ్ర - కవిటి : భారతదేశాన్ని మాదకద్రవ్య రహిత దేశంగా తీర్చి దిద్దుదాం అని ప్రిన్సిపాల్ కె.సింహాచలం అన్నారు. ఈ మేరకు బుధవారం కళాశాల వద్ద నషాముక్త్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వల్ల దేశం అనేక సమస్యలను ఎదుర్కొంటుందని, అరాచక శక్తులు ప్రబలి దేశ ఆర్థిక వ్యవస్థకు సవాలుగా మారుతున్నాయని పేర్కొన్నారు. దీన్ని జయించాలంటే విద్యా ర్థులకే సాధ్యమని తెలిపారు. అనంతరం విద్యా ర్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం ఎన్ఎస్ఎస్ పీవో జె.పాపారావు, అధ్యాపకులు జి.విష్ణుమూర్తి, పి.హరి, కె.ఉగాది నాయుడు, డి.అనసూయ, బి.శ్రీను బాబు,కె. కరుణశ్రీ, రమేష్, అంజన, జనాదర్ధన పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే రైతు సంక్షేమం

టీడీపీ మండల అధ్యక్షులు పొందల కృష్ణారావు

విశాలాంధ్ర - కవిటి : కూటమి ప్రభుత్వంతోనే రైతు సంక్షేమం సాధ్యమని,ఇందుకు అన్నదాత సుఖీభవ పథకమే నిదర్శనమని కవిటి మండలం టీడీపీ అధ్యక్షులు పొందల కృష్ణారావు అన్నారు. ఈ మేరకు బుధవారం కవిటి అశోక్ థియేటర్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు కిలో మీటర్ పొడవునా ట్రాక్టర్లతో అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలో భాగంగా తొలుత పింఛన్ల నగదు పెంపు, తల్లికి వందనం ద్వారా వారి ఖాతాల్లో నగదు జమ చేయడం జరిగిందని, ప్రస్తుతం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులు ఖాతాల్లో తొలివిడతగా రూ.7 వేలు జమ చేశారు. ఈ నెల 15 నుంచి మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు బెందాళం రమేష్,టీడీపీ సీనియర్ నాయకులు సీపాన వెంకటరమణ, సోంపేట మాజీ జడ్పీటీసీ సూరాడ చంద్రమోహన్, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బార్ల చినబాబు, పిఎసిఎస్ చైర్మన్ యర్ర బాసు ప్రధాన్, మాజీ సర్పంచ్ ఆరంగి మధు, వజ్జ రంగారావు, మణి బాబు, చక్రధర్, పొందల కాళీ ప్రసాద్, శంకర్ రైతులు, కవిటి మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబు జేబు సంస్థగా రాష్ట్ర ఎన్నికల కమిషన్

వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు

విశాలాంధ్ర - పలాస : రాష్ట్రంలో పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల జరిగిన తీరు ప్రజాస్వామ్యానికి మాయని మచ్చగా మిగిలిందని వైయస్ఆర్సీపీ జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు అన్నారు. బుధవారం పలాసలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికలు జరిగిన తీరు చూస్తుంటే రాష్ట్ర ఎన్నికల సంఘం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కనుసన్నల్లో పని చేస్తుందని తేట తెల్ల మౌతోందన్నారు. రాష్ట్రంలో ఎన్నికల కమిషన్ చంద్రబాబు జేబు సంస్థగా పనిచేస్తుందని, దేశంలో ఎన్నికల నిర్వహణలో ఒకప్పుడు ఎన్నికల చీఫ్ కమిషన్‌గా పనిచేసిన టీఎన్ శేషన్ ఎంతటి శక్తివంతమైన సంస్కరణలు, చర్యలు తీసుకు వచ్చారో గుర్తించవలసిన అవసరం ఉందన్నారు. నేడు కేంద్రంలో కూటమి చేతిలో కేంద్ర ఎన్నికల సంఘం కీలుబొమ్మగా మారిపోతే, రాష్ట్ర ఎన్నికల సంఘం చంద్రబాబు జేబు సంస్థగా పని చేస్తున్నాయన్నారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల్లో వైసిపికి చెందిన వ్యక్తులను ఓట్లు వేయకుండా తెలుగుదేశం పార్టీ గూండాలు అడ్డుకున్నారన్నారు. పోలీసులు కొమ్ము కాయడంతో టీడీపీ నేతలు బహిరంగంగా రిగ్గింగ్‌కు పాల్పడ్డారన్నారు. పులివెందులలో బలం లేదని తెలిసి, చంద్రబాబు రిగ్గింగులు, పోలింగ్ బూత్ ల ఆక్రమణలకు తెర లేపాడన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తూ టిడిపి నాయకులు దౌర్జన్యాలకు పాల్పడ్డారన్నారు. వారిని కట్టడి చేయవలసిన పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించారని ఆయన విమర్శించారు. ఎన్నికలను పగడ్బందీగా నిర్వహించడంలో ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందన్నారు. సాక్షాత్తు పోలీసులే దగ్గరుండి గుండాలతో ఓట్లు వేయించేలా చట్ట విరుద్ధ చర్యలకు పాల్పడ్డారని, ఇంతకన్నా పరిస్థితులను ఎక్కడ చూడలేదని అన్నారు. వైసిపీ గెలుపునకు అడ్డుకునేందుకు సీఎం చంద్రబాబు అండ్ కో దిగజారుడు రాజకీయాలకు పాల్పడ్డారని దుర్యోధన రావు దుయ్యబట్టారు. టిడిపి గుండాలు మారణాయుధాలతో రెచ్చిపోతూ ఓటర్లను అడ్డుకుంటుంటే పోలీసులు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల మనసుతో ఓటు గెలుచుకోవాలి గాని, భయపెట్టి కాదని ఆయన హితువు పలికారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి కచ్చితంగా అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. జడ్పిటిసి ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన ఈ ఎన్నికలను ఎన్నికల కమిషన్ రద్దుచేసి, కేంద్ర బలగాలతో మళ్లీ రీపోలింగ్ జరపాలని బమ్మిడి దుర్యోధనరావు డిమాండ్ చేశారు.

పలాస : పవిత్ర భారత మాతను శ్లాఘిస్తూ.. పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు బుధవారం పలాస పట్టణంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. జాతీయ పతాకాలతో .. దేశభక్తి నినాదాలతో ర్యాలీ సాగింది. ప్రిన్సివల్ కె.నరసిహమూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు కొండల మధుబాబు, తమ్మినేని వాసుదేవరావు, తమ్మినాన పాపారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఉల్లాసంగా ఆటలు పోటీలు

విశాలాంధ్ర - కవిటి : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకుని కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఆటలు పోటీలు నిర్వహించారు. ఇందులో విద్యార్థులు ఉత్సాహంగా, ఉల్లాసంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె.సింహాచలం మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యంతో పాటు శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, క్రికెటు, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విజేతలకు స్వాతంత్ర్య దినోత్సవం నాడు బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. పి.ఒ. జె. పాపారావు, అధ్యాపకులు జి. విష్ణుమూర్తి, పి.హరి, కే.ఉగాది నాయుడు, బి. శ్రీనుబాబు, కే.కరుణశ్రీ,డి. రమేష్, జనార్ధన్ రావు, ఎల్. ఆనంద్ రావు,బి. అంజన పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు దేశభక్తి పెంచుకోవాలి

విశాలాంధ్ర - టెక్కలి : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు బిజెపి టెక్కలి మండల బీజేపీ అధ్యక్షులు రాంజీ ఆధ్వర్యంలో ప్రతి ఇంటి పైన జాతీయ జెండా ఎగర వెయ్యాలి, అదేవిధంగా నేటి విద్యార్థులు మరియు యువతలో దేశభక్తి పెంపొందించాలని ఆలోచనలతో హర్ ఘర్ తిరంగా ర్యాలీ అనే కార్యక్రమం యువత, విద్యార్థులు పార్టీ నాయకులతో కలిసి పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు విచ్చేసి వారు మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి సురేంద్ర మోడీ తెలిపిన వరకు దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమం శ్రీకాకుళం జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో జరుగుతూ ప్రజలకి దేశభక్తి వైపుకు నడిపించే విధంగా ముందుకు తీసుకెళ్లడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు, రాష్ట్ర సేల్స్ అండ్ డిపార్ట్మెంట్స్ కో ప్రబారి పైడి వేణుగోపాల్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అట్టాడ రవి బాబ్జీ, శవాన ఉమామహేశ్వరి, జిల్లా ఇంచార్జ్ విజయానంద రెడ్డి, శ్రీకాకుళం పూర్వ జిల్లా అధ్యక్షులు బిర్లంగి ఉమామహేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు నడుపురి లక్ష్మీనారాయణ, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు జర్నీ పరమేశ్వరరావు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ రెడ్డి, స్వచ్ఛ భారత్ జిల్లా కన్వీనర్ లింగరాజు, పెద్దలక్ష్మీపురం సర్పంచ్ ప్రతినిధి అన్నేపు ఉమామహేశ్వరరావు, బిజెపి టెక్కలి మండలం ప్రధాన కార్యదర్శి రాజారావు, శ్రీను, ఉపాధ్యక్షులు నాగేంద్ర, ఆకులు ప్రకేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు రమేష్, మెట్ట తిరుమలరావు, మహేష్, కామరాజు, జగన్నాథం పాల్గొన్నారు.

75 ఏళ్ల ప్రస్థానం తెలుసుకోండి...అభివృద్ధిలో భాగస్వాములవ్వండి : కలెక్టర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : శ్రీకాకుళం జిల్లా 75వ వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మూడు రోజుల పాటు, జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలతో కలిసి పండగ వాతావరణంలో వజ్రోత్సవాలను నిర్వహించడానికి సంకల్పం చేసుకున్నామని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి ఏడు రోడ్ల కూడలి వరకు నిర్వహించిన వాక్ థాన్ ర్యాలీ ప్రారంభించిన కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు, యువత గత 75 ఏళ్ల ప్రస్థానం తెలుసుకోవాలని, అభివృద్ధిలో భాగస్వా ములు కావాలని పిలుపునిచ్చారు. బుధవారం ప్రారంభమైన ఈ వేడుకలు, స్వాతంత్ర్య దినోత్సవం ముగింపు కార్యక్రమాల వరకు కొనసాగుతాయనీ, ఇందులో భాగంగానే ఈరోజు వాక్‌థాన్ నిర్వ హించడం జరిగిందనీ తెలిపారు. ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన రావడం సంతోషకరం అన్నారు. కోడి రామ్మూర్తి స్టేడియంలో ఎగ్జిబిషన్‌ను అందరూ తిలకించాలని, ముఖ్యంగా భవిష్యత్ తరాలకు ఇది జిల్లా ఔన్నత్యాన్ని తెలుసుకోవడానికి ఒక మంచి అవకాశం అని వివరించారు. జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ, "మన జిల్లా 75 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణాన్ని గర్వంగా జరుపు కుంటోంది. ఇది చరిత్ర, సంస్కృతి, ఐక్యతకు ప్రతీక. ప్రజల భద్రత, శాంతి పరిరక్షణలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటుంది. భవిష్యత్తులో శ్రీకాకుళం మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను" అన్నారు. ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అధికారులు కలిసి కమిటీగా ఏర్పడి, శ్రీకాకుళం జిల్లా 75వ వసంతాల వేడుకలను ప్రారంభించామన్నారు. పారిశ్రామిక వేత్తలతో సదస్సుతో మొదలు పెట్టి, ఆగస్టు 15న సాంస్కృతిక కార్యక్రమాలతో ముగింపు వరకు, మూడు రోజులపాటు ప్రజల భాగస్వామ్యంతో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, విద్యార్థుల కోసం వివిధ పోటీలు ఉంటాయని, జిల్లాలోని సంస్కృతి, సాంప్రదాయాలను ఇనుమడింపజేసేలా ఈ వేడుకలు జరుగుతాయని వివరించారు. ఆగస్టు 15న కోడి రామ్మూర్తి స్టేడియంలో ప్రఖ్యాత గాయకుడు రామ్ మిరియాల నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమానికి అందరూ హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమలో జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

LOSS OF DOCUMENTS

We hereby give public notice that we propose to accept the property comprised in Survey No. in 1584-PART in Srikakulam Village, Srikakulam Taluka, Srikakulam District having an extent of 221.45 sq. yards belonging to **Shri Jami Nagaraju** S/o Bhaskara Rao late residing at Door No. 10-1-9/1, Gudi Veedhi, Srikakulam as security by way of mortgage by deposit of title deeds for the purpose of securing a loan. It is represented to us by him that the original of his title deed(s), viz: (sale deed, partition deed, gift deed, settlement deed, etc. as the case may be) registered as Document No.1385 and 1386 of 2001 Srikakulam Sub Registrar's office has been totally damaged due to eaten by termites Therefore, we propose to accept the certified copy of the said document in respect of the above property for deposit. If anyone has any claim/ interest whatsoever over the said property he/she may prefer the same before us within seven days, from the date of this publication failing which it will be taken that there is no subsisting encumbrance on the said property.

Branch Manager, The Federal Bank Limited

Srikakulam — Srikakulam Branch,

Date: 14-08-2025 — Contact: 9492791404

నవోదయం 2.0పై సమీక్ష

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట ఎక్సైజ్ స్టేషన్‌లో సంబంధిత అధికారులతో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ తిరుపతినాయుడు బుధవారం నవోదయం 2.౦పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గడచిన నెలలో నాటుసారా నిర్మూలనకు చేపట్టిన చర్యలను సమీక్షించారు. సోంపేట ఎక్సైజ్ స్టేషన్‌లో ఈ సంవత్సరం నమోదు చేసిన కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో కేసులు నమోదు చేయబడి పరారీలో ఉన్నవారు, అరెస్ట్ కాని వారి వివరాలను పరిశీలించారు. తక్షణమే వారిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చాలని ఆదేశించారు. ఈ కార్య క్రమంలో సీఐ జీవీ రమణ, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మురళీధర్, పలాస ఎక్సైజ్ సీఐ మల్లికార్జునరావు, టాస్ట్‌ఫోర్స్ సీఐ మధుకుమార్, ఎస్సై కళ్యాణి, సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయ రంగంలోకి కార్పొరేట్ కంపెనీలను రానీయవద్దు

విశాలాంధ్ర - పలాస : వ్యవసాయ రంగంలోకి కార్పొరేట్ కంపెనీలకు రానీయవద్దని, మోడీ విధానాలను తిప్పి కొట్టాలని సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక, ప్రజా సంఘాల నేతలు అన్నారు. బుధవారం పలాసలో ఆయా సంఘాల ఆధ్వర్యంలో మోడీ విధానాలకు నిరసనగా కిట్ కార్పోరేట్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాశీబుగ్గ పెంట.దాలయ్య ఆశ్రమం నుండి పాత బస్ స్టాండ్, శ్రీనివాస జక్షన్,మీదుగా ఆర్.టి.సి కాంప్లెక్స్ వరకు ట్రాక్టర్, బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.మోహనరావు, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి వంకల.మాధవరావు, ఎ.ఐ. కె.యం జిల్లా కార్యదర్శి మద్దిల.రామావు, సీఐటియు జిల్లా కార్యదర్శి యన్.గణపతి, ఐర్ల జిల్లా కార్యదర్శి టి.సన్యాసిరావు,ఆంధ్ర ప్రదేశ్ జీడి రైతు సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల.అజయ్ కుమార్ లు మాట్లాడుతూ అమెరిక్షా అధ్యక్షుడు ట్రంప్ విధించిన 50 శాతం సుంకాలను వెంటనే ఉపసంహరించాలని, ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ ను విరమించాలని, నాలుగు కార్మిక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్రంలో 3వసారి అధికారం చేపట్టిన బిజెపి ప్రభుత్వం రద్దయిన 3 నల్ల చట్టాల కన్నా ప్రమాదకరమైన విధానాలను దొడ్డి దారిలో అమలు చేస్తున్నదని విమర్శించారు. వ్యవసాయ మార్కెట్ ల చట్టాన్ని విదేశీ, స్వదేశీ కంపెనీల ఎగుమతి, దిగుమతి వ్యాపారుల ప్రయోజనాలకు అనుగుణంగా మార్పులు చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విధానం ప్రకారం పంటలకు మద్దతు ధరల విధానం ఉండదని, ప్రభుత్వ ఏజెన్సీ లు కొనుగోలు చేయవని అన్నారు. రైతులు నేరుగా గాని, ఎఫ్ పి ఒ గ్రూపులుగా గాని అగ్రిమెంట్ చేసుకుని కంపెనీల నిబంధనల ప్రకారం పంటలు పండించి ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్ లో ధరల స్థిరీకరణ నిధి ఎత్తివేసిందని అన్నారు.ఎరువులు, వ్యవసాయ పరికరాలపై రాయితీల కోత విధించిందని, పది సంవత్సరాలు దాటిన ట్రాక్టర్ల పై నిషేధం విధించిందని,ఎఫ్ సి ఐ తదితర గోదాంలన్ని అదానీకి అప్పగించిందని, ప్రభుత్వ ఏజెన్సీలు కొనడం లేదని వ్హారు ఆరోపించారు. ట్రంప్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చేసుకోవాలని ఒత్తిడి చేస్తున్నారని, మన ప్రభుత్వం ఇప్పటికి 4సార్లు చర్చలు జరిపిందని, 5వ సారి చర్చలకు అమెరికా అధికారులు రాబోతున్నారని అన్నారు. మనం దిగుమతి చేసుకునే వస్తువులపై పన్నులు తగ్గించాలని, మనం ఎగుమతి చేసే వస్తువులపై సుంఖాలు పెంచాలని బహిరంగంగానే ఒత్తిడి చేస్తున్నారని, అనేక దేశాలు వ్యతిరేకిస్తున్నాయని,మన ప్రభుత్వం ఎదురు చెప్పకుండా చర్చలు సాగిస్తుందని విమర్శించారు. రష్యా నుండి మనకు చౌకగా లభ్యమవుతున్న చమురు నిషేధిస్తే మనం వ్యవసాయంలో ఆయిల్ వినియోగించే స్ప్రేయర్ల నుండి ట్రాక్టర్లు, కోత యంత్రాల వరకు ఖర్చులు పెరిగిపోతాయని అన్నారు. మనం ఎగుమతి చేసే వస్తువులపై 50 శాతం సుంకం వేస్తానని ట్రంప్ బెదిరిస్తుంటే మన ప్రధాని మోడీ మౌనంగా ఉండడం ప్రమాదం కాదా అని ప్రశ్నించారు.ఈ ఏడాది మనం ఎగుమతి చేయగలిగిన మిరపకాయలు, పొగాకు, మామిడి పండ్లు, పప్పు ధాన్యాలు, శనగలు జీడి పప్పు వంటల ధరలన్నీ పడిపోయాయని అన్నారు. వ్యాపారులందరూ ఏకమై ధరలు తగ్గించి వేశారని, తాజాగా మనం ఎగుమతి చేసే రొయ్యలు సైతం ధరలు పడిపోయాయని, మన దేశ అవసరాలకు సరిపడా పండుతున్న వరి, గోధుమ, మొక్కజొన్న పంటలు దిగుమతి చేసుకోవాల్సి వస్తుందని అన్నారు. మనం మిగులు ఉత్పత్తి కలిగి ఉన్న పాడి, పాల ఉత్పత్తులు, కోళ్ళు, కోడి మాంసం దిగుమతి చేసుకోవాల్సి వస్తుందని, ఆ దేశాలలో ఇస్తున్న భారీ సబ్సిడీలతో వచ్చి దిగుమతి అవుతాయని,మన రైతాంగం దివాలా తీయడం తప్ప మార్గం ఉండదని అన్నారు.ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ విరమింప చేయాలని, మన రైతాంగానికి నష్టకరమైన మార్కెట్ చట్టాన్ని రద్దు చేయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా వ్యవసాయ కార్మికులు, వృత్తిదారులు, కార్మికులు, విద్యార్థి, యువజన,మహిళా సంఘాలను కలుపుకొని పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు.దేశంలోని ట్రేడ్ యూనియన్లు అన్ని మనకు మద్దతు ఇస్తున్నాయని వారి మద్దతు తీసుకుని ఉద్యమించాలని వారన్నారు. ఫ్రీట్రేడ్ అగ్రిమెంట్ విరమించాలని,సి2 ప్లస్ 50 ప్రకారం పంటల మద్దతు ధరల చట్టం చేయాలని, జీడిపంటకు మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, పెండింగ్ లో ఉన్న సాగు నీటి ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక 4లేబర్ కోడ్లు రద్దు చేయాలని,రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికుల రుణాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.10 సంవత్సరాలకు దాటిన ట్రాక్టర్ల పై నిషేధం తొలగించాలని,వ్యసాయంకు అటవీ జంతువుల నుండి రక్షణ కల్పించాలని,కార్పొరేట్ కంపెనీలకు పంటలు పండే రైతుల భూములు ఇవ్వరాదని డిమాండ్ చేశారు.వంశధార నదిపై నేరడి బ్యారేజి నిర్మించి ఇచ్ఛాపురం వరకు సాగునీరు అందించాలని, అటవీ హక్కుల చట్టం 1/70 అమలు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనుల హక్కులు కాపాడాలని,,ప్రీపెయిడ్ విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఉపసంహరించాలని డిమాండ్ చేశారు.నెల్లూరు, ప్రకాశం జిల్లాలలోని ఇనపగనులను విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తమ్మినేని .భాస్కరరావు, బి.వాసు, కె.దుస్యంత్, కౌలు రైతు సంఘం నాయకులు బి.ఆనందరావు, సి.హెచ్ రవి, తెప్పలరాజు, జీ.నీలకంతం,యన్.దిల్లీశ్వరి, మట్ట.ధర్మారావు లక్ష్మీనారాయణ,గోవిందు, జె.వీరస్వామి, జి.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యూరియా మోతాదు తగ్గించాలి

విశాలాంధ్ర - కవిటి : రసాయన ఎరువుల వాడకంలో యూరియా మోతాదు తగ్గించాలని కవిటి మండల వ్యవసాయ అధికారిని పిరియా శ్రీదేవి రైతులకు సూచించారు. ఈ మేరకు బుధవారం మాణిక్య పురం, బల్లిపుట్టుగ గ్రామాల్లో వరి పంట పొలాలను పరిశీలించి క్షేత్రస్థాయిలో వరి నాట్లు పరిశీలించారు. ఎన్ పి కే కాంప్లెక్స్ ఎరువుల వాడకం వల్ల యూరియా వాడకం తగ్గించవచ్చని రైతులకు సూచించారు. రసాయన ఎరువులు వాడాల్సిన మోతాదు రైతులకు తెలియజేశారు. మండలంలో అన్ని రైతు సేవ కేంద్రాలలో ఎన్పికే అందుబాటులో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ లలిత, విఏఏ జగదీష్, రైతులు దేవరాజు సాహూ, బార్ల జనార్ధనరావు, పిన్నింటి శ్రీనివాస్ వరప్రసాద్, బి.బాబురావు, పూడి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

రేపటితో ముగియనున్న వరి పంట బీమా గడువు

విశాలాంధ్ర - కవిటి : ఖరీఫ్ 2025 కాలానికి వరి నాట్లు వేసిన రైతులు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద ఇన్సూరెన్స్ చెల్లించేందుకు రేపటితో గడువు ముగుస్తుందని మండల వ్యవసాయ అధికారిని పిరియా శ్రీదేవి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. బ్యాంకులో రుణం తీసుకున్న రైతులు వరి పంటగా ధ్రువీకరించుకొని ఆ ప్రీమియం మొత్తాన్ని పీఎం ఎఫ్‌బివై సైట్‌లో బ్యాంకులు ద్వారా అప్లోడ్ చేసేటట్లుగా ధ్రువీకరించుకోవాలని అన్నారు. బ్యాంకు లోన్ లేని రైతులు తమ గ్రామంలోని అగ్రికల్చర్ లేదా హార్టికల్చర్ అసిస్టెంట్ దగ్గర క్రాప్ సోన్ సర్టిఫికెట్ తీసుకొని సమీప మీ సేవలో ఎకరాకు 160 రూపాయల ప్రీమియం చెల్లించి ఇన్సూరెన్స్ చేసుకోవచ్చు అని వివరించారు. రుణం తీసుకోని రైతులకు ఇన్సూరెన్స్ చెల్లించటానికి ఆగస్టు 15 చివరి తేదీ అని తెలిపారు. రైతులందరూ గమనించి ప్రస్తుత ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో వరి పంట ఇన్సూరెన్స్ చేసుకోవాలని ఆమె సూచించారు.

రైతులు సస్యరక్షణ పై ప్రత్యేక బాధ్యత తీసుకోవాలి

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : మండలం రైతులు సస్యరక్షణపై ప్రత్యేక బాధ్యత తీసుకుని వ్యవసాయ శాఖ అధికారుల సూచనలూ పాటించాలని వ్యవసాయ శాఖ టెక్కలి ఉపసంచాలు కె. జగన్మోహన్ రావు అన్నారు. బుధవారం మండలం రేగులపాడు గ్రామ పరిధిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ కాలంలో వరి, సెనగ పంటలలో తీసుకోవలసిన సస్యరక్షణ ఎరువులు, యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. అలాగే అన్నదాత సుఖీభవ ఎవరికైనా వర్తించనట్లయితే, సంబంధిత రైతు సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అందరికీ ఈ పథకం వర్తిస్తుందన్నారు. అలాగే పంటల్లో నీటి యాజమాన్య పద్ధతులను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు, స్థాని వ్యవసాయ అధికారి ఎస్. గోవిందరావు గణపతి పలువురు రైతులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రగతిని తెలుసుకోవడానికే మూల్యాంకన పుస్తకమే

ముఖ్య ఆధారం : ఎంఈఓ రాంబాబు

విశాలాంధ్ర - హిరమండలం : పరీక్షలు ఆరంభం నుండి, ఆ విద్యా సంవత్సరం చివరి ముగింపు వరకు, విద్యార్థుల దశలవారీ ప్రకృతిని, తెలుసుకోవడానికి, మూల్యాంకన పుస్తకమే ముఖ్య ఆధారమని, మండల విద్యాశాఖ అధికారి కె.రాంబాబు అన్నారు. బుధవారం హిరమండలంలోని కేజీబీవీ పాఠశాల లో నిర్వహిస్తున్న, ఎఫ్.ఏ 1. పరీక్షలను ఆయన పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ ఎఫ్ ఏ 1. నుండి ఎఫ్ఎ 2 ఎఫ్ 3.ఎఫ్ 4 వరకు మరియు ఎస్ఏ1, ఎస్ ఏ 2 వరకు గల, విద్యార్థుల దశలవారి అభ్యసన సామర్థ్యాలను, ఏడాది పొడుగునా, ఈ మూల్యాంకన పుస్తకంలో విధిగా నమోదు చేయాలని ,ఆయన సూచించారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న ఎఫ్ఏ 1. పరీక్షలకు సంబంధించి, విద్యార్థుల మార్కులు అవార్డు చేసి ,ఈ మార్కులను రిజిస్టర్ లో పోస్ట్ చేయడంతో పాటు, ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని, ఆయన సూచించారు. అదేవిధంగా ఈ నిర్మాణాత్మక మదింపులో, విద్యార్థుల ప్రతిస్పందన కై ఐదు మార్కులు. మరియు నోట్ బుక్స్, ఇంటిపనికై, ఐదు మార్కులు, ప్రాజెక్టు పనికి ఐదు మార్కులు మరియు వీరి సామర్థ్యాలను బట్టి ,లఘు పరీక్షకు 35 మార్కులు చొప్పున, మొత్తం 50 మార్కులకు, నిర్మాణాత్మక మదింపు చేయవలసి ఉంటుందని ఆయన సూచించారు. అదేవిధంగా ఈ పరీక్షలు అనంతరం, వాల్యుయేషన్ చేసిన తర్వాత, ప్రతి విద్యార్థికి, మార్కులు తెలియజేసి, తప్పులు రాసిన సమాధానాలపై, చర్చి జరిపి, మళ్లీ మరోసారి, అసైన్మెంట్ బుక్‌లో జవాబులు రాయించాలని ఆయన సూచించారు అలాగే విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలు, ఎదుగుదలపై, ఆయా సబ్జెక్టు టీచర్లు, మరింత బాధ్యతగా వ్యవహరించి, వారి ప్రగతిని ఎప్పటికప్పుడు అంచనా వేయాలని, ఎంఈఓ సూచించారు. ఈ పరిశీలనలో, కేజీబీ ప్రిన్సిపాల్ సంపతరావు కృష్ణవేణి, ఉపాధ్యాయుని లు కేజీబీవీ సిబ్బంది, సంబంధిత సిఆర్ఎంటి పాల్గొన్నారు.

నవధాన్యాల సాగులో మంచి బయోమాస్ దిగుబడి

విశాలాంధ్ర - సోంపేట : ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో జూన్, జూలై నెలల్లో చల్లిన నవధాన్యాల విత్తనాలతో పెరిగిన గడ్డి ద్వారా ఉత్పత్తి కాబడిన బయోమాస్ మంచి పరిమాణంలో దిగుబడి వచ్చినట్లు సంబంధిత సిబ్బంది తెలిపారు. పలాసపురం, లక్కవరం గ్రామాల్లో బుధవారం చేపట్టిన పంటకోత ప్రయోగం ద్వారా 25 చదరపు మీటర్ల పరిధిలో 40 నుంచి 47 కేజీల బయోమాస్ రావడం జరిగిందని పేర్కొన్నారు. దీన్ని పశువులకు గ్రాసంగా ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఈ సాగు వల్ల కలుపు నివారణ జరుగుతుందని, పంటకు అదనపు పోషకాలు అందుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఫార్మర్ సైంటిస్ట్ గార కల్పన, మెంటార్ లోహిదాసు, కుమారి, విజయ, నీలవేణి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వెలుగు ఏపీఎంపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - సోంపేట : అన్నమయ్య జిల్లా వెలుగు ఏపీఎం రజనిపై ఇటీవల ఘోరంగా దాడి చేసి తీవ్రంగా అవమానించిన ఘటనను సోంపేట వెలుగు ఏపీఎం ప్రసాదరావుతో పాటు సిబ్బంది ఖండించారు. ఈ మేరకు బుధవారం వెలుగు కార్యాలయం వద్ద ఏపీఎం, జిల్లా ఏపీఎంల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎస్.ప్రసాదరావు ఆధ్వర్యంలో వెలుగు సిబ్బంది, సీఎఫ్‌లు కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటువంటి దుశ్చర్యను ఎవరూ సహించబోరని బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కె.శ్రీనివాసరావు, బి.పాపారావు, గణపతిరావు, శ్రీనివాసరావు, కె.వి.నాయుడు, భారతి, రాజేశ్వరి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా'

విశాలాంధ్ర - నరసన్నపేట : పట్టణంలో భారతీయ జనతా పార్టీ, సంఘ్ పరివార్ ఆధ్వర్యంలో బుధవారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భారత ప్రధాన మంత్రి, నరేంద్ర మోడీ ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజానీకానికి ఇచ్చిన పిలుపు మేరకు బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి, చింతు పాపారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక జ్ఞానజ్యోతి జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు సుమారు 230మంది, ఉపాధ్యాయులు-30మంది, బిజేపి, సంఘ్ పరివార్ కార్యకర్తలు-20మంది స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుండి పాత బస్టాండ్ మీదుగా కొత్త బస్టాండ్ నుండి ఆర్.టి.సి కాంప్లెక్స్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ, ప్రతీ ఇంటిపైనా జాతీయ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజేపి, సంఘ్ పరివార్ కార్యకర్తలు, నాయకులు, జ్ఞానజ్యోతి జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మొక్కలు నాటండి..పర్యావరణాన్ని పరిరక్షించండి

విశాలాంధ్ర - మందస : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణను పరిరక్షించాలని గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్ అన్నారు. బుధవారం మండలం బాలిగాం ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో బాదం, కదంబ, చెర్రీ వివిధ రకాల పండ్ల రకాలు గ్రీన్ ఆర్మీ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంలో గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి పిల్లలకు పర్యావరణ పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని..అలాగే వేడిగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఆర్మీ సభ్యులు ఉపాధ్యాయులు కిషోర్ పాత్రో ఉపాధ్యాయునులు నగిరి లక్ష్మి, యానాది సుజాత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో 'హర్ ఘర్ తిరంగా'

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్, శాంతి హేమ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన అధ్యాపకులు ద్విచక్ర వాహనాలతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు ద్విచక్ర వాహనాలపై పట్టణంలో తిరుగుతూ జాతీయ జెండాను గౌరవించే విధంగా ప్రదర్శన చేస్తూ, స్థానికులను చైతన్యవంతం చేశారు. అనంతరం జాతీయ జెండాలను స్థానికులకు పంపిణీ చేస్తూ, వారి నివాసాల మీద ఎగురవేసి, జాతీయ ఐక్యతను చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి : ఎస్ఐ సింహాచలం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని సంతబొమ్మాళి పోలీస్ స్టేషన్ ఎస్ఐ వై.సింహాచలం అన్నారు. ఈ మేరకు బుధవారం రాత్రి స్థానిక మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే విద్యాలయం వద్ద విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గంజాయి, డ్రగ్స్, మత్తుమందు వంటి వాటికి ప్రజలు బానిస కాకూడదని తెలియజేశారు. అటువంటి మత్తు పదార్థాలు రవాణా జరిగితే సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం వాలంటీర్ కె.మధు, సంతబొమ్మాళి పోలీస్ స్టేషన్ సిబ్బంది, స్థానిక పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

జేబీటీ పాఠశాల ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర వేడుకలు ప్రారంభం

విశాలాంధ్ర - జలుమూరు : సారవకోట మండలం అవలింగి జేబిటి పాఠశాల ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం 79 వ స్వాతంత్ర వేడుకలు ప్రారంభమయ్యాయి నేటి నుండి మూడు రోజులు పాటు ఈ వేడుకలు చేపడుతున్నట్లు పాఠశాల వ్యవస్థాపకులు జోగు మహంతి మోహన గాంధీ తెలిపారు. రోజుకు ఒక కార్యక్రమం జరుగుతుందని విద్యార్థిని విద్యార్థులు చే ప్రజలను ఆకట్టుకునే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గాంధీ తెలిపారు. శుక్రవారం అద్భుతంగా జరిపించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. పాఠశాల ప్రాంగణంలో బుధవారం సాయంత్రం వివిధ రకాల పుష్పాలతో 79 అంకెల చిత్రాన్ని ఏర్పాటు చేశారు.

ఎమ్మెల్యే రమణమూర్తిని కలిసిన పొందర కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్

విశాలాంధ్ర - నరసన్నపేట : పొందర, కూరాకుల కార్పోరేషన్ రాష్ట్ర చైర్మన్, నరసింహులు బుధవారం రాత్రి ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, రమణమూర్తికి పుష్పగుచ్ఛమందించి, శాలువతో సత్కారం చేశారు. అనంతరం నరసింహులు మాట్లాడుతూ పొందర, కూరాకుల రాష్ట్ర చైర్మన్ పదవిని ఇచ్చినందుకు రమణమూర్తికి, కృతజ్ఞతలు తెలియచేశారు. అనంతరం ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, చంద్రబాబునాయుడు నమ్మకంతో ఇచ్చిన ఈ పదవిని భాధ్యతతో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో బొరిగివలస టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉపఎన్నికల్లో టీడీపీ రిగ్గింగ్

- ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు
- వైసీపీ యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్

విశాలాంధ్ర - ఆమదాలవలస : కడప జిల్లా పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో అధికార పార్టీ టీడీపీ గూండాలు పోలీసులు కలిసి ప్రజాస్వామ్యాన్ని చంపేశారని వైఎస్సార్సీపీ యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ మొత్తం పోలీసుల పహారాలో రిగ్గింగ్ జరిగిందని, ఓటర్ల రాజ్యాంగ హక్కు లను బహిరంగంగా కాలరాసిన ఘటనలు చోటుచేసు కున్నాయని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల్లో వైఎస్సా ర్సీపీ ఏజెంట్లను బలవంతంగా బయటకు తోసివేసి రిగ్గింగ్‌కు మార్గం సుగమం చేశారని ఆయన ఆరో పించారు.ఇళ్ల వద్ద చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి, ఓట ర్లను భయపెట్టి పోలింగ్ కేంద్రాలకు వెళ్లనివ్వలేద న్నారు. ఇతర నియోజకవర్గాల నుంచి గూండాలను బస్సులు, లారీలలో తరలించి దొంగ ఓట్లు వేయించారని విమర్శించారు. టీడీపీ నేతలైన పుత్తా లక్ష్మిరెడ్డి, రాఘవరెడ్డి తదితరులు పలు బూత్లలో స్వేచ్ఛగా దొంగ ఓట్లు వేసుకున్నారని ఆరోపించారు. మీడియా ప్రతినిధులపై దాడులు చేసి, రికార్డింగ్‌ను అడ్డుకున్న ఘటనలను ప్రస్తావించారు. పులివెందుల మండలంలో పోలీసుల లాఠీచార్జ్, అవమానకర వ్యాఖ్యలు ప్రాంతంలో ఉద్రిక్తతకు దారితీసినట్లు అన్నారు.

రీపోలింగ్ నిర్వహించాలి...

పోలింగ్ కేంద్రాల పూర్తి వీడియో రికార్డింగ్‌ను భద్రప రచి ప్రజలకు విడుదల చేయాలని చిరంజీవి నాగ్ డిమాండ్ చేశారు.. ఓటర్లను అడ్డుకున్న,దాడి చేసిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ఇతర ప్రాంతాల నుంచి గూండాలను రప్పించినవారిపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని కోరారు. కేంద్ర బలగాల ఆధ్వర్యంలో పునః ఎన్నికలు జరపాలన్నా రు. ఇది ఎన్నిక కాదు.. ఇది ప్రజాస్వామ్యంపై దాడి. ఓటు హక్కుపై యుద్ధం. చివరికి గెలవాల్సింది ప్రజ లేనని, రౌడీలు కాదని తమ్మినేని చిరంజీవి నాగ్ వ్యాఖ్యానించారు.

ఉధృతం అవుతున్న కార్గో విమానాశ్రయంకు వ్యతిరేక పోరాటం

బలవంతపు భూ సేకరణ చేపడితే ఉద్యమిస్తాం

విశాలాంధ్ర - పలాస-మందస : ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలోని శ్రీకాకుళం పార్లమెంటు పరిధిలో సముద్ర తీర ప్రాంతంలో ఉన్న ఉద్దానం ప్రాంతానికి ఓ ప్రత్యేక రాజకీయ గుర్తింపు ఉంది. రాజకీయ పార్టీలకు ఓట్లు పరంగా కూడా ఇక్కడ ఎక్కువగానే ఉంది. వర్గ రాజకీయ పోరాటాలకు పుట్టినిల్లుగా ఉన్న ఉద్దానం ప్రాంతంలో గత ఐదు దశాబ్దాలకు పైగా వివిధ రూపాల్లో ప్రజా సమస్యలపై ఇప్పటి వరకు జరుగుతూనే ఉన్నాయని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. దశాబ్దాల పోరాటాల చరిత్రలో వందలాది మంది అమరులైన కిడ్నీ మహమ్మరి బారిన ఉద్దాన ప్రాంతం వడి ప్రతిరోజు ఏదో ఒక పల్లెలో చావు భాజలు మోగుతూనే ఉంటాయి. అయినప్పటికీ సమస్య వస్తే పోరాటం పట్టు వదలరనేది కార్గో విమానాశ్రయంకు వ్యతిరేకంగా చేస్తున్న ఉద్యమమే ఉదాహరణ అని వారు అంటున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రాష్ట్రంలో పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వం పలాస అసెంబ్లీ నియోజకవర్గంలో కార్గో విమానాశ్రయం నిర్మాణానికి చేసిన ప్రతిపాదనకు ఉద్దానం ప్రాంతం రైతాంగం ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారనడానికి ఇటీవల కాలంలో జరుగుతున్న సభలు సమావేశాలు ర్యాలీలు తార్కానంగా చెప్పుకోవచ్చు. కార్గో విమానాశ్రయం ఇక్కడ ఏర్పాటు చేయకుండా అడ్డుకునేందుకు గత పది నెలలుగా వివిధ రూపాల్లో కార్గో విమానాశ్రయానికి వ్యతిరేకంగా ఉద్దానం ప్రాంతం రైతులు కమిటీగా ఏర్పడి ఆందోళనలు చేపడుతున్నారు. తమ భూములపై బలవంతపు భూసేకరణ చేస్తే ఒప్పుకునేది లేదని ఉద్దానం ప్రాంతం రైతాంగం స్పష్టం చేస్తున్నారు. దీంతో కార్గో విమానాశ్రయంకు వ్యతిరేకంగా పోరాటం ఊపందుకుంది. నియోజకవర్గ పరిధిలోను పూర్వపు సోంపేట నియోజకవర్గంలో వామపక్ష పార్టీలు బలంగా ఉన్నాయి. పూర్వపు సోంపేట ప్రస్తుత పలాస అసెంబ్లీ నియోజకవర్గాల్లో సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీల అభ్యర్థులు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన చరిత్ర ఇక్కడ ఉంది. కార్గో విమానాశ్రయానికి వ్యతిరేకంగా ఏర్పడిన కమిటీకి వామపక్షాలన్నీ ఏకతాటిపై నిలిచి ఉద్యమానికి

మద్దతు పలికి ఉద్యమంలో భాగస్వాములు కావడం మరింత ఉద్యమానికి బలం చేకూరింది. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పరిధి ఈ అసెంబ్లీ నియోజకవర్గంలో వామపక్ష పార్టీలు బలమైన రాజకీయ శక్తిగా ఉన్నాయని సిపిఐ జాతీయ నాయకులు డాక్టర్ కె నారాయణ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు తోపాటు సిపిఐ ఎంఎల్ పార్టీలకు చెందిన నేతలు కార్గో వ్యతిరేక ఉద్యమంలో భాగంగా ఉద్దానం ప్రాంతంలో పర్యటించడంతో ఉద్యమం మరింత ఊపేందుకుందని పరిశీలకులు అంటున్నారు. కార్గో వ్యతిరేక పోరాట కమిటీ ప్రతినిధులు నాయకులు కార్గో విమానాశ్రయం ఏర్పాటు జరిగితే ఉద్దానం ప్రాంతం రైతాంగానికి జరిగే నష్టాలను ప్రభుత్వ భూములు కొండలు సముద్రం తీరంలో ఉన్న ఫారెస్ట్ భూములు వేలాది ఎకరాలతో పాటు సముద్రం ఇసుక లో ఉన్న ఖనిజ నిక్షేపాలు ఏ విధంగా మాయం జరుగుతాయనేది కమ్యూనిస్టు పార్టీల నేతలకు వినతి పత్రాల ద్వారా అందించారు. ఆ వినతి పత్రాల్లోనే పలు అంశాలు ఈ విధంగా ఉన్నాయి. పరిశ్రమలతో పాటు ప్రయాణికుల విమానాశ్రయాలు ఉన్నచోట చోట కార్గో విమానాశ్రయాలు ఏర్పాటు చేయాలని ఎటువంటి ఉత్పత్తులు విమానాశ్రయాలు లేని చోట ఎందుకు కూటమి ప్రభుత్వం కార్గో విమానాశ్రయం నిర్మాణానికి అనుకుంటుందో అంతు పట్టడం లేదని వామపక్షాల నాయకులు ప్రజాసంఘాలు అంటున్నారు. ఉద్దానం ప్రాంతం భూములు ప్రభుత్వ వనరులు సంపదలు కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు ఇటువంటి కుట్ర జరుగుతుందన్న అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం కార్గో విమానాశ్రయం బాధిత గ్రామాల్లో పర్యటించిన

సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ దృష్టికి పలు అంశాలను ఎయిర్పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు తీసుకొచ్చినట్లు సమాచారం. పచ్చని ఉద్దానంలో విధ్వంసకరమైన కార్గో ఎయిర్ పోర్ట్ నిర్మించడం వలన మందస వజ్రపుకొత్తూరు మండలాల్లో బేతాళపురం, రాంపురం, చీపురుపల్లి మూడు పంచాయతీలలో భేతాల పురం, లక్ష్మీపురం, రాంపురం, మీల గంగువాడ, తెలగ గంగువాడ, కీలువానిపేట, చిన్న బిడిమి, పెద్ద బిడిమి, అనకాపల్లి, సంతోష్ నగర్, బత్రివానిపేట, చిన్న వంకులూరు, పెద్ద వంకలూరు, గునుపల్లి, తోటూరు, భవాని పేట ఒంటి 16 గ్రామాల్లో 1000 ఎకరాల జరాయి భూమి దానికి ఆనుకొని రైతులు సాగులో ఉన్న ప్రభుత్వానికి చెందిన 394 ఎకరాలు భూమి మొత్తం 1394 ఎకరాల్లో కార్గో ఎయిర్పోర్ట్ పేరిట ప్రజాభిప్రాయం సేకరణ లేకుండా రైతులు అనుమతులు లేకుండా కొలతలు వేశారని నారాయణ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై నారాయణ సానుకూలంగా స్పందిస్తూ అవసరమైతే ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశంలో తమ పార్టీ తరపున చర్చించే ప్రయత్నం చేస్తామని భరోసా ఇచ్చినట్లు పోరాట కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కొమర వాసు, జోగి అప్పారావు, బత్తిని లక్ష్మణులు తెలిపారు. ఉద్దాన ప్రాంతంలో కార్గో ఎయిర్ పోర్ట్ తరిమికొట్టే దాకా తమ పార్టీ తరఫున అన్నివేళల్లో మద్దతు ఉంటుందని కమిటీ సభ్యులకు నారాయణ భరోసా కల్పించారు.కాగా భవిష్యత్తులో ఈ ఉద్యమం ఎటువైపు దారితీస్తుందో వేచి చూడాల్సిందే..!

ఢిల్లీ స్వాతంత్య్ర వేడుకలకు సీడీపీఓ వంశీ ప్రియ

విశాలాంధ్ర - జలుమూరు : శుక్రవారం ఢిల్లీలో జరుగుతున్న 79వ స్వాతంత్ర ఉత్సవాల్లో పాల్గొనేందుకు సారవకోట టిడిపివో సిహెచ్ వంశీ ప్రియ బుధవారం సాయంత్రం ఢిల్లీ చేరుకున్నారు. ఒక ప్రాజెక్ట్ అధికారిని ఎంపిక చేసినట్లు ఆంధ్రప్రదేశ్ నుండి సారవకోట సిడిపివోగా నన్ను ఎంపిక చేయడం గర్వకారణంగా ఉందని ఆమె ఢిల్లీ నుండి విశాలాంధ్ర విలేకరులకు తెలిపారు. సారవకోట సిడిపిఓగా 20 రోజులు క్రితం బాధ్యతలు చేపట్టిన ఆమెకు స్వాతంత్ర రోజున అవార్డు అందుకోవడం ఎంతో భాగ్యమని ఆమె తెలిపారు.

నేటి నుండి మహిళలకు ఉచిత బస్సు

విశాలాంధ్ర - ఆమదాలవలస : మహిళ ఆర్థిక స్వావలంబన దిశగా నడిపించేం దుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నా రని ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బోనెల అప్పారావు అన్నారు. టిడిపి కార్యాల యంలో జరిగిన విలేకరులతో మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక భరోసా కల్పిం చాలన్న ఉద్దేశం టిడిపి తోనే మొదలైంది అన్నారు. మహిళలకు స్వాతంత్ర దినోత్సవం నుంచి ఉచిత బస్ ప్రయాణం కల్పించి సమాజంలో మహిళలకు ప్రత్యేక గుర్తింపు అందించారన్నారు. అలాగే ఎన్నికల ముందు కూటమి నాయకు లు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి గా నెరవేరుస్తున్నా మని అందులో భాగంగా మహిళా శక్తి కార్యక్రమాన్ని ఆగస్టు 15వ తేదీన మహిళలందరికీ జిల్లాలోనే కా కుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణం చేసేం దుకు ప్రభు త్వం ఐదు ప్రత్యేక సర్వీసు బస్సులను ఏర్పాటు చేసిం దన్నారు. రాష్ట్రాన్ని వైసీపీ ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిందని ఆ సంక్షోభం నుండి చంద్రబాబు సంక్షేమం దిశగా రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని తెలిపారు. ఆయనతోపాటు పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.

తైలేర్యోసిస్ వ్యాధి నివారణకు రైతులు సహకరించాలి

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : ఆవులను తైలేయోసిస్ వ్యాధి నివారణకు రైతులంతా సహకరించాలని చల్ల రాంబాబు అన్నారు. బుధవారం మండలం జలాల్ గ్రామంలో మాజీ ఎంపీపీ దర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ సంస్థకు శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు ఉచిత తైలేర్యోసిస్ వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, ఇది జిల్లాకు 29935 దోసెలు, టెక్కలి డివిజన్‌కు 29585 దోస్తులు, కోటబొమ్మాళి మండలంకు 3650 డోసులు వచ్చాయని ఆయన తెలిపారు. ఈ వ్యాధి బాహ్యపరాన్న జీవులైన పిడుదులు (కొనుసులు) ద్వారా తైలేరియా ఆ న్యూ లేటా అను ఫోటో జీవన్ వలన ఎక్కువగా మేలు రకాలైన సంకరజాతి పశు వులలో వస్తుంది అన్నారు. దీనివలన 105 నుండి 106 డిగ్రీల వరకు జ్వరం లింఫ్ గ్రంధులు, తహీనత వంటి లక్షణాలతో చనిపోతాయని ఆయన తెలిపారు. వీటికి అవసరమైన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ ప్రజ్ఞ చైతన్య, శ్యాంశంకర్ రావు, ఫణీంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

ఉన్న వ్యవస్థల్ని సద్వినియోగపరుచుకొని ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందాలి

ఐటీడీఏ పీవో యశ్వంత్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర - మెళియాపుట్టి : ప్రస్తుతం ఉన్న సమాజంలో ఉన్న వ్యవస్థల్ని సద్వినియోగపరుచుకొని ప్రతి ఒక్కరూ ప్రతి ప్రాంతం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని సీతంపేట ఐటిడిఏ పిఓ యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మెళియాపుట్టి మండల కేంద్రంలో గల స్థానిక మండల పరిషత్ కార్యాలంలో పాతపట్నం, హిరమండలం, కొత్తూరు, మెళియాపుట్టి, టెక్కలి, సారవకోట తదితర మండలాలకు చెందిన క్షేత్రస్థాయి ఉద్యోగులకు నిర్వహించిన డిస్ట్రిక్ట్ ప్రోసెసింగ్ ల్యాబ్ మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదికర్మయోగితో గిరిజన ప్రాంతాల అభివృద్ధి చెందడంతోపాటు వారి యొక్క జీవన ప్రమాణాలు మరింత మెరుగవాలన్నారు. సచివాలయం వంటి గొప్పవ్యవస్థ ఉందిని అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ దానిని వినియోగించుకొని మరింత అభివృద్ధి చెందాలన్నారు. కేంద్రప్రభుత్వం దేశంలో 20 లక్షల మంది గిరిజన కార్యకర్తలకు శిక్షణ ఇచ్చి, వారి స్థితిగతుల మెరుగుకు కృషి చేస్తోందని, ఆ కార్యక్రమంలో భాగంగానే జిల్లాస్థాయి శిక్షణా కార్యక్రమాన్ని మెళియాపుట్టిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీరు శిక్షణ తీసుకుని మండల స్థాయిలో శిక్షణ ఇస్తారనీ, అక్కడ వారు గ్రామస్థాయిలో శిక్షణ ఇస్తారన్నారు. దీని ముఖ్యోద్దేశం గిరిజన సంస్కృతి సంప్రదాయాలను సంరక్షించడం, గిరిజన ప్రాంతాల సంక్షేమం, అభివృద్ధి, విద్య, వైద్యం జీవనోపాధి వంటి ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించి మెరుగుసాధిలంచాలన్నారు. అలాగే గ్రామాలలోనున్న ప్రతీసమస్యను చర్చించుకుని త్రాగునీరు, రహదారులు, మౌలిక సదుపాయాలు తదితర సమస్యలు తెలుసుకోని సమస్యలు ఉన్న దగ్గర ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. సచివాలయం వంటి వ్యవస్థలో లక్షలమంది పనిచేస్తున్నారనీ అయినప్పటికీ వారి సమస్యలు చెప్పుకోవడానికి గిరిజనులు కార్యాలయాల చుట్టూ తిరిగితే మంచిదికాదన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ రిసోర్స్ పర్సన్ సందీప్ కుమార్, ఎటిడబ్ల్యువో సూర్యనారాయణ, తహసిల్దార్ పాపారావు, ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండా ఆయా మండలాలకు చెందిన పలువురు మండలస్థాయి ఉద్యోగులు, ఇతర శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికై కోత.. చిరు వర్తకులకు వాత

విశాలాంధ్ర - సరుబుజ్జిలి : సరుబుజ్జిలి మండలంలోని నందికొండ జంక్షన్ లో రెండు దశాబ్దాలుగా రోడ్ల విస్తరణ పత్రాలకే పరిమితం అవుతుంది తప్ప ప్రణాళికలు అమలయ్యే మార్గలే కనుమరుగు అని చెప్పవచ్చు. గతంలో జాతీయ రహదారిగా మార్చేందుకు ప్రణాళిక రూపొందించగా రహదారిని గద్దలు తన్నుకొని పోయావి. ప్రస్తుతం స్థానిక ఎమ్.ఎల్.ఏ, పి.యు.సి. చైర్మన్ కూన రవికుమార్ చొరవతో మళ్ళీ నందికొండ వెలుగులు వెదజల్లేందుకు సిద్ధమవుతుంది. జంక్షన్ నలువైపులా రహదారి విస్తరణకు బండి పట్టాలెక్కింది. రెవిన్యూ, రహదారుల శాఖ సంయుక్తంగా రోడ్ల విస్తరణకు భూసేకరణ, అనుభవంలో వున్నా ప్రభుత్వ ఆస్తులను స్వాధీనం వంటి చర్యలకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. తోలుత 80 అడుగుల రోడ్డు నిర్మాణానికి ప్రణాళిక వేయగా, ప్రస్తుతం 70 అడుగులకు కుదించి నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా ప్రస్తుతం రోడ్డు మధ్య నుంచి 35 అడుగులు రోడ్డుకిరువైపులా కొలతలు తీస్తున్నట్లు సమాచారం. కాగా...! నందికొండ జంక్షన్ మధ్యలో 9 అడుగుల వృత్తకార దిమ్మను నిర్మించి, చుట్టూరా 15 మీటర్ల వృత్తకార రోడ్డుతో జంక్షన్ ఏర్పాటు చేయునున్నారు. ఇక జంక్షన్ నుండి పాలకొండ జర్జంగి రోడ్డుకు చెరో 150 మీటర్ల పొడవు, అలికామ్ - బత్తిలి రోడ్డుకు చెరో 500 మీటర్ల పొడవునా రోడ్డు నిర్మించానున్నట్లు సమాచారం. మొత్తం 1400 మీటర్ల రోడ్డుకు ఇరువైపులా చక్కని డ్రైనేజీ వ్యవస్థతో మధ్యలో డివైడర్ ను నిర్మించాలని, సోలార్ విద్యుత్ దీపాలతో శోభయమానంగా తీర్చి దిద్దాలని రవికిమార్ పలుమార్లు ప్రసావించారు. ఇచ్చిన మాట ప్రకారం మండలంలో అభివృద్ధి రథం పరిగెడుతుందనే చెప్పవచ్చు. అయితే....! చిక్కంతా చిరువర్తకులూతోనే. నందికొండ జంక్షన్ చుట్టూరు కొన్ని మీటర్ల మేరా ప్రభుత్వ ఆస్తులే ఉండటం వలన చిరు వ్యాపారులు చిన్న, చిన్న రేకు షెడ్లు నిర్మించుకొని వ్యాపారాలు చేసుకుంటున్నారు. అదే వారికీ జీవన ఆధారం కూడా. ప్రతిసారి స్థానిక నాయుకుల ఒత్తిళ్ళతో రోడ్ల విస్తరణ, డ్రైనేజ్ నిర్మాణాల పేరుతో పలుమార్లు షాపులను కత్తిరించుకుంటూ పోయారు. వాటిని పునర్నర్మించటానికి ఉన్నదంతా పెట్టుబడులు పెడుతున్నారు. ప్రభుత్వ సంత స్థలంలో ఏదైనా వ్యాపార సముదాయం నిర్మిస్తే చిరు వ్యాపారులకు మేలు చేయవచ్చని పలువురు స్థానికులు వాక్యాణించారు. ఆలా సంత స్థలం కాలిగా ఉండటం వలన ఆక్రమణదారుల కళ్ళు పడుతున్నాయని, ఇలాంటి కార్యక్రమం ద్వారా పంచాయతీకి రాబడి వస్తుందని, చిరు వ్యాపారులకు మేలు చేకూరానుందని స్థానికులు వివిధ అభిప్రాయాలను వ్యక్త పరుస్తున్నారు.

అక్రమ బదిలీలు తక్షణమే రద్దు చేయాలి

- ఏపీసీపై చర్యలు తీసుకోవాలి

- ఎస్‌టియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు

విశాలాంధ్ర - ఆమదాలవలస : జిల్లా కేజీబీవీ (కస్తూర్బా బాలికల విద్యాలయాలు) ప్రిన్సిపాళ్ల బదిలీలు పూర్తిగా అనైతికం, అశాస్త్రీయం, నిబంధనలకు విరుద్ధమని ఎస్‌టియు మండిపడింది. వారు విడుదల చేసిన ప్రకటనలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్వి రమణ, జి రమణ లు బదిలీ విధానంపై తప్పుపట్టారు. ప్రత్యేకంగా పొందూరు కేజీబీవీ ప్రిన్సిపాల్ ఆర్. సౌమ్య పై అమలు చేసిన "త్రిముఖ బదిలీ" వెనుక స్పష్టమైన రాజకీయ ప్రయోజనాలే ఉన్నాయని సంఘం ఆరోపి స్తోంది. త్రిముఖ బదిలీల వెనక త్రిశూల వ్యూహం జిల్లా లో ఓ ప్రముఖ రాజకీ య నాయకుడు, తన సమీప వ్యక్తిని శ్రీకాకుళం పరి సర ప్రాంతంలో పోస్టు చేసేందు కు, సౌమ్యను 150 కిలోమీటర్ల దూరంలోని కంచెలికి బదిలీ చేయించారని ఆరోపించారు. పొందూరులో పనిచేస్తున్న సౌమ్యకు మంచి పనితీరు, రాష్ట్ర అవా ర్డులు ఉన్నప్పటికీ, ఆమె ను రాజకీయ రంగు పులిమి తరచుగా బదిలీలకు గురిచేశారు.

రాజకీయ జోక్యం... నిబంధనల తుంగలో తొక్కింపు..

పాఠశాలల్లో అడ్మిషన్ ప్రక్రియ పూర్తయిన తరువాత కూడా, ఆ నాయకుడు తన ఇచ్చిన జాబితా ప్రకారం మాత్రమే ప్రవేశాలు జరపాలని ఒత్తిడి చేయడం, తిర స్కరించినవారిపై బదిలీల రూపంలో ప్రతీకారం తీర్చు కోవడం జరుగుతోందని ఎస్‌టియు తెలిపింది.

ఏపీసీపై తీవ్ర విమర్శలు...

సమగ్ర శిక్ష ఏపీసీ శశిభూషణ్ పూర్తిగా రాజకీయ నాయకులకు రబ్బర్ స్టాంప్‌గా మారిపోయారని, బదిలీల్లో, ఖాళీల భర్తీలో, స్టేషనరీ సరఫరాల్లో, ఇక్కడికీ చిన్న వాహనాల అద్దెలలో కూడా కమిషన్లు తీసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర స్థాయిలో కేజీబీవీ బదిలీలకు గ్రీన్ సిగ్నల్ లేక పోయినా, శ్రీకాకుళంలో మాత్రమే ఈ అక్రమ బదిలీ లకు ఏపీసీ నాయకత్వం వహించారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

జిల్లా ప్రాజెక్టు స్థాయి పతనం... ఒకప్పుడు రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉన్న సమగ్ర శిక్ష శ్రీకాకుళం, ఇప్పుడు అవినీతి, అక్రమ నిర్ణయాల కార ణంగా చివరి స్థానంలోకి పడిపోయిందని ఎస్‌టియు ఆరోపించింది. అక్రమ, అనైతిక త్రిముఖ బదిలీలను తక్షణమే రద్దు చేయాలి, పొందూరు కేజీబీవీ ప్రిన్సి పాల్ ఆర్. సౌమ్యను తిరిగి పదవిలోకి రీబ్యాక్ చేయాలి, ఏపీసీపై విచారణ జరిపి తగిన శాసన చర్యలు తీసుకోవాలని ఎస్ టి యు అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు ఎస్వి రమణ జి రమణ డిమాండ్ చేశారు.

విద్యార్థి దశలోనే దిశా నిర్దేశం చేసుకోవాలి

కరస్పాండెంట్ లోల్ల రాజేష్

విశాలాంధ్ర - కవిటీ : ప్రతి విద్యార్థి విద్యార్థి దశలోనే దిశ నిర్దేశం చేసుకోవాలి తద్వారా ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారని శ్రీ కళ్యాణి సంస్థల చైర్మన్, కాలింగ కార్పొరేషన్ డైరెక్టర్ లోల్ల రాజేష్ అన్నారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రమైన కవిటి ఎల్ ఎస్ మూర్తి కళ్యాణ మండపంలో శ్రీ కళ్యాణి జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డేను ప్రిన్సిపాల్ శంకర్రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ కళ్యాణి సంస్థల చైర్మన్ లోల్ల రాజేష్, ఎంఈఓ ధనుంజయ మజ్జి పాల్గొన్నారు. ముందుగా కరస్పాండెంట్ లోల్ల రాజేష్ జ్యోతి ప్రజ్వలన చేసి రాజేష్ తండ్రి ,శ్రీ కళ్యాణి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఫౌండర్ కీర్తిశేషులు లోల్ల నారాయణ మూర్తి చిత్రపటంకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రాజేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్మీడియట్ దశలోనే గోల్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మన ప్రాంత విద్యార్థులు జేఈఈ, ఐఐటి లో మంచి ర్యాంకులు సాధించి ఉద్దాన ప్రాంతానికి పేరు తీసుకురావాలని కోరారు.ఎంఈఓ ధనుంజయ మజ్జి మాట్లా డుతూ విద్యార్థులకు ఇంటర్మీడియట్ దశ ఎంతో కీలకమని విద్యార్థులు ఆకర్షణలకు గురి కాకూడదని క్షణికావేశంతో నిర్ణయాలు తీసుకొని ఉజ్వల భవిష్యత్తు ముగించుకోకూడదని అన్నారు. ఉన్ననత చదువులు చదివిన కళ్యాణి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ డైరెక్టర్ రాజేష్ లా వందల మందికి జీవనోపాధి కల్పించేలా నడుచుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులచే సాంస్కృతి కార్య క్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కవిటి, సోంపేట మాజీ జెడ్పిటిసి సభ్యులు బెందాళం రమేష్, సూరడ చంద్రమోహన్, శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పండి బిందుమాదవి, బల్లెడ రమేష్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.